## ఇండోర్ స్టేడియం పనుల పరిశీలన

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



మెయిన్‌లో


# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం | 21 ఏప్రిల్, 2025 | పేజీలు : 06


# రాజ్యాంగాన్ని బిజెపి అణగతొక్కాలని చూస్తోంది

### ఎఐసిసి కార్యదర్శి విశ్వనాథన్ పెరుమాల్, వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** పార్లమెంటు సాక్షిగా రాజ్యాంగాన్ని బిజెపి అణగతొక్కాలని చూస్తుందని ఎఐసిసి కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జి విశ్వనాథన్ పెరుమాల్ వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు అన్నారు. రాజ్యాంగ పరిరక్షణలో భాగంగా జై బాపు జై భీమ్ జై సంవిదాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలనే ఉద్దేశంతో అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలంటూ వర్ధన్నపేట నియోజవకర్గం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేటర్ 66వ డివిజన్ హసన్‌పర్తిలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రకు ముఖ్యఅతిథిగా ఎఐసిసి కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జి విశ్వనాథన్ పెరుమాల్ పా దయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిజెపి అంబేద్కర్‌ను అవమానిస్తూ, రా జ్యాంగాన్ని కించపర్చేలా బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లు ఏవిధం గా వ్యవహరిస్తున్నాయో ప్రజలకు తెలియచేస్తామన్నారు. పార్లమెంటు సాక్షిగా రాజ్యాంగాన్ని బిజెపి అణగతొక్కాల ని చూస్తుందన్నారు. అమిత్ షా అంబేద్కర్‌ని పార్లమెంటు సాక్షిగా అవమానించారన్నారు. జై బాపు జై భీమ్ జై సంవిదాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతీ గ్రామంలో, డివిజన్‌లో వార్డుల్లో పాదయాత్ర చేయాలన్నారు. అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలు దేశ సమాజం క్షమించదని, జై బాపు జై భీమ్ జై సంవిదాన్ నినాదాన్ని క్షేత్రస్థాయిలో బలంగా తీసుకెళ్లాలన్నారు. ఆశయాలకు తగ్గట్టుగానే ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వం విధి విధానాలను రూపొందిస్తున్నారన్నారు. రాష్ట్రంలో విప్లవాత్మక కార్యక్రమాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ బిల్లులు ఆమోదం సామాజిక విప్లవం తీసుకువస్తుందన్నారు. ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు మాట్లాడుతూ.. పార్లమెంటు సాక్షిగా రాజ్యాంగాన్ని బిజెపి అణగతొక్కాల ని చూస్తుందన్నారు. అమిత్‌షా అంబేద్కర్‌ని పార్లమెంటు సాక్షిగా అవమానించారన్నారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 75ఏళ్లు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువల పై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. గత పదేళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి రాజ్యాంగాన్ని అవమానిస్తూ రాజ్యాంగా స్పూర్తిని దెబ్బతీస్తూ అప్రజాస్వామ్య పాలన సాగిస్తుంది. నేడు పేద బడుగు బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడంలేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులే ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని, అంబేద్కర్

తరువాయి 2లో




2లో

## వక్ఫ్ చట్ట సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

## వృత్తి విద్యలతో ఉపాధి అవకాశాలు

జిల్లా ఐఎస్ అధికారి కె.శ్రీ.నాయక్



2లో

# వృత్తి విద్యలతో ఉపాధి అవకాశాలు

**ప్రజాపక్షం/ తొర్రూరు :** వృత్తి విద్యా కోర్సులతో విద్యార్థులు ఉపాధి అవకాశాలు పొందవచ్చని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కె.వై.నాయక్ అన్నారు. మండలంలోని వెలికట్ట గ్రామ పరిధిలోని పాలకేంద్రం సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన శారద ఐటీఐ కళాశాలను రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ప్రారంభించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి నాయక్ మాట్లాడుతూ నేటి పరిస్థితులకు అనుగుణంగా యువతకు ఉపయోగపడే వృత్తి విద్యా కోర్సులు నేర్చుకొని వాటితో ఉపాధి అవకాశాలు పొందవచ్చని అన్నారు. ఐటీఐ చదివిన వారికి దశ మారడంతో పాటు నూతన కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుకానున్నాయని అన్నారు. ఉపాధి లక్ష్యంగా తీర్చిదిద్దిన నూతన కోర్సులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సాంప్రదాయ కోర్సుల స్థానంలో వృత్తి విద్యా కోర్సులు చదివితే ఎవరి కాళ్లపై వారు నిలబడే అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం వృత్తి విద్యా కోర్సులకు ప్రాధాన్యమిస్తుందన్నారు. నేటి పరిస్థితులకు అనుగుణంగా ఐటీఐలో కొత్త కోర్సులు అందుబాటులోకి వచ్చాయన్నారు. కళాశాల కరస్పాండెంట్ జాటోతు శారద రమేశ్ మాట్లాడుతూ ఐటీఐలో చేరితే తక్కువ సమయంలో ఉపాధి పొందే అవకాశాల ఎక్కువగా ఉన్నాయన్నారు. పాలిటెక్నిక్, వృత్తి విద్యా కోర్సులు అందుబాటులోకి వచ్చినా ఐటీఐకి మాత్రం డిమాండ్ తగ్గలేదన్నారు. ఐటీఐ పూర్తి చేసిన తరువాత నేరుగా పాలిటెక్నిక్ డిప్లమా రెండవ సంవత్సరంలో చేరే అవకాశం ఉందన్నారు.

ఐటీఐ ఉత్తీర్ణత సాధిస్తే వివిధ సంస్థలు, పరిశ్రమల్లో ఉద్యోగాలు పొందే వీలుందన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ బాబు, మాజీ జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, పట్టణ అధ్యక్షులు బిందు శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్‌గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ టీకునాయక్, నాయకులు దామోదర్‌రెడ్డి, స్థానికులు రామచంద్రనాయక్, హపావత్ సురేశ్, జాటోతు రాజారాం, తుకారం, హేమానాయక్, వివిధ కళాశాల ప్రిన్సిపాల్‌లు, కళాశాల మేనేజ్‌మెంట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని బిజెపి అణగతొక్కాలని చూస్తోంది

(మొదటి పేజీ తరువాయి)

ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో కుడా ఛైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, ఏఐసీసీ కోఆర్డినేటర్ పులి అనిల్‌కుమార్, హన్మకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాంనర్సింహారెడ్డి, ఆత్మకూరు ఏఎంసీ వైస్ ఛైర్మన్ తంగెళ్లపల్లి తిరుపతి, హసన్‌పర్తి మండలాధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, హసన్‌పర్తి మాజీ ఛైర్మన్ తోకల లక్ష్మారెడ్డి, హసన్‌పర్తి మండల జై బాపు జై భీమ్ సంవిదాన్ ఇన్‌ఛార్జి బంక సరళ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వీర సుధాకర్, నాయకులు మేడిపెల్లి మదన్‌గౌడ్, గొర్రె కిరణ్, నర్సింహరాములు, ఎల్‌ఐసీ వెంకన్న, ఆరెల్లి వెంకటస్వామి, వీసం సురేందర్‌రెడ్డి, మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ చట్ట సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన వక్ఫ్ చట్ట సవరణ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం భూపాలపల్లి పట్టణంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన గవక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై ముస్లిం సంఘాలు ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తూ భారీ ర్యాలీ చేస్తూ నిరసన చేపట్టాయి. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై వారికి పూర్తి మద్దతు తెలిపారు. జిల్లా కేంద్రం జామా మసీదు నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ముస్లిం సోదరులు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముస్లిమ్ పూర్వీకులు దానం చేసిన ఆస్తులతో సహా వక్ఫ్ ఆస్తులను అక్రమంగా స్వాధీనం చేసుకుని, వాటిని కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆరోపించారు. వక్ఫ్ బోర్డుల స్వయంప్రతిపత్తిని దెబ్బతీసే ఈ ప్రయత్నాన్ని తీవంగా ఖండిస్తున్నామని, ముస్లిమ్ ల ఆస్తులను హరించే కుట్ర జరుగుతుందని మండిపడ్డారు. కేంద్రం ఈ చట్ట సవరణను పునఃపరిశీలించి, వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిమ్ సోదరులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పెట్రోల్‌పోసి తగులబెట్టే నీచ సంస్కృతి ఎక్కడైనా ఉందా..?

### బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇట్టబోయిన భూపతిరాజు



**ప్రజాపక్షం /వేలేరు :** ఇన్నాల్లు మీకు నైతిక విలువలు ఉన్నాయని అనుకున్నా ఇలాంటి నీచ సంస్మృతి మీదా అని బిఆర్ఎస్ పార్టీ మండలఅధ్యక్షుడు ఇట్టబోయిన భూపతిరాజు అన్నారు.ఆదివారం వేలేరు మండలకేంద్రంలోని అమరవీరుల స్థూపం సమీపంలో ఏర్పటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండలఅధ్యక్షుడు ఇట్టబోయి భూపతి రాజు,మాజీవైస్ఎంపిపి సంపత్,మల్కిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ వేలేరు మండలానికి చెందిన కొందరు కాంగ్రేస్ పార్టీనాయకులు బిఆర్ఎస్ పార్టీ నాయకులపై పెట్రోల్ పోసి తగులబెడుతామని అనడం ఇదిప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టులాంటిదని ఇలాంటి బెదిరింపులకు పల్పడడం సరైందికాదని అన్నారు.మేము బిఆర్ఎస్ పార్టీపై గెలిచి కాంగ్రేస్ పార్టీలో చేరిన కడియం శ్రీహరిని రాజీనామ చేసే వరకు వదిలేసేప్రసక్తే లేదని ఎందుకంటే మారెక్కల కష్టంతోని గెలిచిన వారిని అడిగేహక్కు మాకుందని ఆయనపై విమర్శలు చేస్తే స్థానిక కాంగ్రేస్ పార్టీకి చెందిన కొందరు నాయకులు మాపై పెట్రోల్ పోసి తగులపెడుతానని అనండం ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేయడమేనని అన్నారు.మాబిఆర్ఎస్ పార్టీలో విలువలతో కూడిన రాజకీయాలు ఉన్నాయేతప్పా ఇలంటి బెదిరింపు నీచరరాజకీయాలు లేవని ఈసంస్కృతిని మండలప్రజలు గమనిస్తున్నారని తరులపైమాట్లడే ముందు విలువలు,సంస్కృతి,సాంప్రదాయాలను తెలుసుకోవాలని ఇలాంటి నీచసంస్కృతి మాటలు మాట్లాడితే సహించేదేలేదని అన్నారు.ఈకార్యక్రమంలో మాజీకోఆప్షన్‌సభ్యుడు జాని,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి అవగాహన సదస్సు



**ప్రజాపక్షం/పాలకుర్తి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతిపై రైతులకు కల్పించే అవగాహన సదస్సును విజయవంతం చేయాలని తహశిల్దార్ ఎం నాగేశ్వరాచారి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు భూమి హక్కులపై చేపట్టిన భూ భారతిపై రైతులకు అవగాహన కల్పించేందుకు ఈ సదస్సును నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో జరిగే ఈ సదస్సుకు మండలంలోని రైతులందరు సకాలంలో హాజరు కావాలన్నారు.

# ఘనంగా నర్సింహమూర్తికి పౌర సన్మానం

### డాక్టర్ అడ్లూరి నర్సింహామూర్తికి గణిత విపంచి ప్రదానం

**ప్రజాపక్షం/తొర్రూరు :** మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన డాక్టర్ అడ్లూరి నర్సింహామూర్తికి 'గణిత విపంచి' అనే బిరుదును లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు, ఉపాధ్యాయ సంఘాలు, బ్రాహ్మణ, అమ్మాపురం గ్రామ ప్రజలచే ప్రధానం చేశారు. డివిజన్ కేంద్రంలోని లయన్స్ క్లబ్ హాల్‌లో తొర్రూరు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చిదిరాల నవీన్ అధ్యక్షతన పౌర సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ సైంటిస్ట్ డాక్టర్ ఎల్.వెంకటేశం రెడ్డి, రిటైర్డ్ డీఈఓ నన్నపు రాజు రామేశ్వర రాజు, సాహిత్య అవధాని చేపూరి శ్రీరామ్, తెలంగాణ మ్యాథ్స్ ఫోర్ రీజినల్ కో ఆర్డినేటర్ ఆనంద్ దేవునూరి, డీసీసీబీ డైరెక్టర్ కాకిరాల హరిప్రసాద్, పూర్వ జిల్లా గవర్నర్లు డాక్టర్ కె.రాజేందర్‌రెడ్డి, తమ్మెర లక్ష్మి నర్సింహారావు, ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య, లయన్స్ క్లబ్ పూర్వ అధ్యక్షులు తమ్మెర వీరభద్ర రావు, తమ్మెర విశ్వేశ్వర్‌రావు, డాక్టర్ రాంనర్సయ్య, ఎస్‌టీయూ, యూటీఎఫ్, టీపీటీఎఫ్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పౌర సన్మాన కార్యక్రమంలో కాకిరాల హరిప్రసాద్ మాట్లాడుతూగణిత శాస్త్రంలో ఎన్నో పరిశోధనలు చేసి సులువుగా బోధించడానికి ఎనలేని కృషి చేసిన నర్సింహామూర్తి సేవలు అభినందనీయమన్నారు. తొర్రూరు ప్రాంతం నుండి గణిత శాస్త్ర అష్టావధానిగా నర్సింహామూర్తి ఉండటం ఎంతో గర్వకారణమన్నారు. ఆయన కృషి మరువలేనిదన్నారు. డాక్టర్ అడ్లూరి నర్సింహామూర్తి గణిత అవధానిగా గణితంలో సులభంగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వివిధ పద్ధతుల్లో పుస్తకాల రూపంలో విద్యార్థులకు వివరించడం అభినందనీయమన్నారు. గణితంలో ఎన్నో రకాల పద్ధతులను కనిపెట్టిన అడ్లూరి నర్సింహామూర్తికి గణిత విపంచి బిరుదును ఇవ్వడం అభినందనీయమన్నారు. ఈ ప్రాంత విద్యావేత్తలకు హర్షించదగిన విషయమన్నారు. అనంతరం నర్సింహామూర్తిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బోనగిరి శంకర్, తమ్మి ఉపేందర్, వెంకన్న, అమ్మాపురం గ్రామ మాజీ సర్పంచ్‌లు మామిండ్లపెల్లి రమేశ్, ఏకాంతాచారి,మాచర్ల శంకరయ్య, బ్రాహ్మణ సంఘం నాయకులు దుర్గరాజు నర్సింహారావు, తమ్మెర మణికుమార్, దుర్గరాజు రాజశేఖర్, డాక్టర్ తమ్మెర రామారావు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు మురళీకృష్ణ, జనార్ధన్,తెలంగాణ సామాజిక రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు, వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి ఇమ్మడి రాంబాబు, షాట్ అధ్యక్షుడు తీగల కృష్ణారెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు ముడుపు రవీందర్‌రెడ్డి, ఎండి.జలీల్, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ప్రజలు మళ్లీ కెసిఆర్ వైపు



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** తెలంగాణ ప్రజలు మళ్లీ ఉద్యమ నాయకుడు కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సురేందర్ అన్నారు. ఆదివారం భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అమరవీరుల స్థూపం వద్ద ఈనెల 27 జరగబోయే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎల్కతుర్తి చింతలపెల్లిలో నిర్వహించబోయే బిఆర్ఎస్ రజతోత్సవాలు దేశంలోనే గొప్ప మహాసభగా నిలుస్తుందన్నారు. నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజానీకాన్ని తన మాటలతో ఒక్క తాటిపై నడిపించిన ఉద్యమ సారథి కెసిఆర్ కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. కెసిఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ లక్షలాది మంది హజరైయ్యే ఈ సభకు మాజీ ఎంఎల్ఏ సతీష్ కుమార్ సారథ్యం వహిస్తున్న భీమదేవరపల్లి మండలం నుంచి పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంగ రవీందర్, మాడిశెట్టి కుమారస్వామి, అప్పని బిక్షపతి, మాడుగుల అశోక్, కొండ్ర రజనాచారీ, కండె సుధాకర్, అంబాల చక్రపాణి పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ల రద్దు కోసం సమరశీల పోరాటాలు

**ప్రజాపక్షం/పాలకుర్తి:** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌ల రద్దు కోసం సమరశీల పోరాటాలు నిర్వహించాలని సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోనిఆపార్టీకార్యాకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ మేడే అందించిన స్ఫూ ర్తితో లేబర్ కోడ్‌ల రద్దుకై పోరుబాట సాగించాలని, మే 1 నుంచి 20 వరకు జరిగే సార్వత్రిక సమ్మె వరకు కార్మిక వర్గ క్యాంపియన్ చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు జి సాంబయ్య, రాజు, రజిత, యాదగిరి, మల్లేష్, ఖాజా మోహినుద్దీన్, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.




# ప్రమాదవశాత్తు కూలీ మృతి

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని నాగిరెడ్డిపల్లిలో కూలి మృతిచెందినట్లు ఎస్ఐ ఎస్‌కె హమీద్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం బాపట్ల జిల్లా మల్లయ్యపాలెం గ్రామానికి చెందిన అచ్చి వెంకటేశ్వర్లు (61)గత కొంతకాలం క్రితం చేర్యాలలో గుంజి సుబ్బారావు వద్ద ఉంటూ చుట్టుపక్కల మేస్త్రీగా పనిచేస్తున్నాడన్నారు. ఆదివారం నాగిరెడ్డిపల్లిలోన కొత్తగా నిర్మిస్తున్న ఇంటివద్ద ఉన్న గోడ సజ్జా సెంట్రింగ్ బాక్సలు తొలగించగా ప్రమాదవశాత్తు ఆసజ్జా ఒక్కసారిగా వెంకటేశ్వర్లు ఎడమ భుజంపైపడి అక్కడికక్కడే మృతిచెందాడన్నారు. మృతుని బంధువు రాము ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుని భార్య చనిపోయిందని, ఒక కూతురు ఉందన్నారు.

# టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షులు, ఎపి సిఎం నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన సందర్భంగా టిడిపి నాయకులు జేరిపోతుల కుమార్ అధ్యక్షతన పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి టిడిపి పట్టణ మాజీ అధ్యక్షులు కొత్తపల్లి సమ్మయ్య ఆధ్వర్యంలో పూలమాలలు వేసిన అనంతరం చంద్రబాబు నాయుని ఫ్లెక్సీ ముందు కేక్‌కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో నాయకులు తాళ్లపల్లి ఎల్లేష్, ఆ కుల దుర్గాప్రసాద్, రొండ్ల ఎల్లారెడ్డి, సౌమిత్ర, శ్రీనివాస్, రంగన్న, కొమురయ్య, కుమార్, నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు



**మంగపేట:**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75 వ జన్మదిన వేడుకలను మండలంలోని చుంచుపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ వీరాభిమాని కొడాలి రఘు ఘనంగా నిర్వహించారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో నారా చంద్రబాబు నాయుడు పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు,మండల ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం మంగపేట ప్రధాన కూడలిలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు అభిమాన నాయకుడికి మూకుమ్మడిగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

**జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :**టిడిపి జాతీయ అధ్యక్షులు, ఎపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గొప్ప విజనరీ లీడర్ అని టిడిపి జిల్లా నాయకుడు మొక్కిరాల జనార్ధన్ రావు కొనియాడారు. ఆదివారం నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని, భూపాలపల్లిలోని అమృత వర్షిణి వృద్ధాశ్రమంలో టిడిపి నాయకులు మొక్కిరాల జనార్ధన్ రావు ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి, వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొక్కిరాల జనార్ధన్ రావు మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, దూరదృష్టితో రూపొందించిన విజన్ 2020 ద్వారా రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాదులు వేసారని గుర్తు చేశారు. శ్రద్ధతో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు అప్పటి నుంచి ఇప్పటికీ ప్రజల జీవితాలలో చెరగని ముద్ర వేశాయన్నారు. నందమూరి తారకరామారావు ఆశయాలకు నిబద్ధతో చంద్రబాబు పార్టీని ముందుకు నడిపిస్తూ, ప్రజలకు మంచి పాలన అందిస్తున్నారు. హైదరాబాద్‌ను ప్రపంచ నగరంగా అభివృద్ధి చేసిన చంద్రబాబు నాయుడు, విజన్ 2020 ఒక మైలురాయి అని, అప్పటి పాలన స్వర్ణయుగాన్ని తలపిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా నాయకులు బయ్యన మహేందర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



**లింగాలఘణపురం:**తెలుగుదేశం పార్టీ ఆదేశాల, మేరకు, మండల కేంద్రంలో బస్టాండ్ వద్ద, ఆదివారం,తెలుగుదేశం పార్టీ నాయకుల, ఆధ్వర్యంలో, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి, కేక్ కట్ చేసి, స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం టిడిపి నాయకులు మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నప్పుడు, ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశాడని వారు అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు, బడుగు బలమైన వర్గాలకు అండగా నిలిచిన పార్టీ తెలుగుదేశం పార్టీని వారు తెలిపారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని, వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ, నీలం స్వామి, లింగాల ప్రభాకర్, కోడి తాల శేఖర్ కుమార్, మోత్కుపల్లి, శేఖర్, బోట్ల అక్షిత, నక్క వంశీ, రాములు, ఎల్లయ్య, నర్సిరెడ్డి, అబ్బయ్య, సాయిలు తదితరులు పాల్గొన్నారు.



## జై సంవిధాన్ యాత్ర

గండ్ర సత్య నారాయణ రావు



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :**రాజ్యాంగ పరిరక్షణ లో భాగంగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలనే ఉద్దేశంతో అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పరిరక్షించు కోవాలంటూ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు ఆదేశాలమేరకు భూపాలపల్లి రూరల్ మండలం కమలాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి జై బాపు, జై భీమ్, జై సంవీదాన్ పాదయాత్ర మాజీ సర్పంచ్ తోట సంతోష్ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సుంకరి రామచంద్రయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు, నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో కాంగ్రెస్ ప్రభుత్వ విఫలం




**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం తరిగొప్పుల మండలంలోని బొత్తలపర్రె గ్రామం నుంచి దాదాపు 50 మంది కాంగ్రెస్ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి వారికి గులాబి జెండా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టిలో చేరిన నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి గత 16 నెలలు గడుస్తున్నా పాలన విషయంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఎమ్మెల్యే చేస్తున్న ప్రజాసేవ నచ్చిందని, బీఆర్‌ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పల్లా



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** పట్టణ కేంద్రంలోని సత్యసాయి గార్డెన్‌లో ఆదివారం జరిగిన తెలంగాణ ఉద్యమకారుడు చిత్తస్వామి కూతురు వివాహ వేడుకలలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి హాజరై నూతన వధువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు, మాజీ ఎంపి వినోద్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే రాజయ్యతోపాటు పలువురు ప్రముఖులు నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



**ప్రజాపక్షం/పాపన్నపేట:**కాంగ్రెస్ ప్రభుత్వం ఆ టో డ్రైవర్లకు ఎన్నికల హామీలలో ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని మెదక్ జిల్లా నాన్ పొలిటికల్ జెఎసి నాయకులు కోరారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ, మహిళలకు ఉచిత బస్సు పథకం ద్వారా నష్టపోతున్న ఆటో డ్రైవర్ కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చి న హామీలను వెంటనే అమలు చేయవలసిందిగా కోరారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఆటో డ్రైవ ర్లు ఈఎంఐ, అప్పులు కట్టలేక ఆత్మహత్యల పా ల్పడుతున్నట్లు వెల్లడించారు. ఈ సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వి జ్ఞప్తి చేశారు. ఏప్రిల్ 25 తారీకు మెదక్ జిల్లా నుండి ఆకలి కేకల రథయాత్ర ప్రారంభమై తెల ంగాణ రాష్ట్ర మొత్తం 119 నియోజకవర్గాలు తిరుగుతూ మే 27 ఇందిరా పార్క్ వద్ద ముగించడం జరుగుతుందని వారు వివరించారు.కార్యక్రమంలో మెదక్ జిల్లా నాన్ పొలిటికల్ జెఎసి అధ్యక్షులు మొహమ్మద్ జఫిరుద్దీన్, ఉపాధ్యక్షులు రాకేష్ గోస్వామి, కార్యనిర్వాహక కార్యదర్శి డి.భూమయ్య, మెదక్ టౌన్ అధ్యక్షులు మొహమ్మద్ ముజీబ్ తదితరులు ఉన్నారు.

## భూ భారతి అవగాహన సదస్సు



స్థానిక తహసీల్దార్
నల్లబెల్లి హేమ

**ప్రజాపక్షం/చిట్యాల:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర రైతంగం కోసం ఏర్పాటు చేసిన భూభారతి ఆర్ఓఆర్ 2025 కొత్త చట్టం పై అవగాహన సదస్సు కోసం మండలంలోని రైతులందరూ అధిక సంఖ్యలో హాజరుకావాలని స్థానిక తహసీల్దార్ నల్లబెల్లి హేమ అన్నారు. ఆదివారం తహశీల్దార్ హేమ విలేకరుల తో మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 22న ఉదయం 10గంటలకు భూభారతి ఆర్ఓఆర్ 2025 కొత్త చట్టం పై చిట్యాల మండల కేంద్రం లోని రైతువేధిక భవనంలో రైతులకు భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ధరణి పోర్టల్ స్థానములో రైతుల భూముల సమస్యలు పరిష్కరించుకునే దిశగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి కొత్త చట్టాన్ని అమలులోకి తీసుకొచ్చింది. మండలంలోని రైతులందరూ అధిక సంఖ్యలో పాల్గొని భూభారతి అవగాహన సదస్సును సద్వినియోగం చేసుకొని విజయవంతం చేయాలని మండల ప్రజలను ఆమె కోరారు.

## ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడిగా తాటికొండ కృష్ణమూర్తి



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ ఆర్యవైశ్య మహాసభ జిల్లా తొలి ఉపాధ్యక్షులుగా సీనియర్ న్యాయవాది డాక్టర్ తాటికొండ కృష్ణమూర్తికి నియామక పత్రాన్ని అనుమకొండ జిల్లా నూతన అధ్యక్షులు తోట సురేష్ అందజేశారు. తాటికొండ కృష్ణమూర్తి హనుమకొండ జిల్లా అయినవోలు మండలం నందన నందనం గ్రామ వాస్తవ్యులు. తాటికొండ కృష్ణమూర్తి మేనత్తగారైన అంచూరి వెంకటమ్మ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తొలి మహిళా సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికై నందన గ్రామానికి 1970లో మహిళా సర్పంచ్‌గా ప్రజల మన్ననలు పొందా రు. సందర్భంగా తాటికొండ కృష్ణమూర్తికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## 2025 బెస్ట్ యంగ్ లీడర్ కాంటెస్ట్‌లో విజేతలు




**ప్రజాపక్షం/మంగపేట:**మంగపేట మండలంలో మండల పరిసర ప్రాంత ప్రజలకు సేవనందించే మానవ సేవ యూత్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 2025 బెస్ట్ యంగ్ లీడర్ ఎవరు అనే కాంటెస్ట్ను ఆన్లైన్ ఓటింగ్ ద్వారా నిర్వహించారు. ఈ కాంటెస్ట్లో పాల్గొన్న యంగ్ లీడర్స్ లో అధిక ఓట్లు సాధించి ప్రథమ విజేతగా మునిగల సాంబులు నిలవగా ద్వితీయ విజేతగా బసారికారి నాగార్జున్ నిలిచారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మానవసేవ యూత్ స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ జై భీమ్ రామ్మోహన్ మాట్లాడుతూ, ప్రజా క్షేత్రంలో యువ నాయకుల పాత్ర ఎంతవరకు ప్రజలను ప్రభావితం చేస్తుంది. ఎంతమంది ప్రజలు యువ నాయకుల్ని అభిమానిస్తున్నారు యువకులు ఈ సమాజానికి ఎంత అవసరం వారి పాత్ర ఈ సమాజంలో ఎంత ముఖ్యమో ఈ కాంటెస్ట్ ద్వారా యువ నాయకుల ప్రాముఖ్యతను తెలియజేసే ముఖ్య ఉద్దేశంతో ఈ కాంటెస్ట్ను నిర్వహించడం జరిగింది. పెద్ద సంఖ్యలో అభ్యర్థులు పాల్గొని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారందరికీ నా యొక్క ధన్యవాదాలు తెలుపుతున్నాను అని అన్నారు.

## స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేయాలని వినతి



**ప్రజాపక్షం/ములుగుప్రతినిధి:**రాష్ట్ర ఆర్థికశాఖలో పెండింగ్‌లో ఉన్న 2019 ...21కి సంబంధించిన రూ.219 కోట్లను వెంటనే విడుదల చేయాలని సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ సంతోష్ నాయక్ ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించారు. ఆదివారం డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచందర్ నాయక్‌ను హన్మకొండలో కలిసి 2019...21కి సంబంధించిన 30వేల మంది గిరిజన నిరుద్యోగులు స్వయం ఉపాధి రు ణాలు ఎస్‌టి కార్పొరేషన్(ట్రైకార్) రుణాలు దరఖాస్తు చేసుకుని గ్రామ సభలో సెలెక్ట్ అయిన తర్వాత ఎంపిడిఒ కార్యాలయం, మున్సిపాలిటీ నుండి బ్యాంక్‌లో లోన్ అ కౌంట్ కూడా తీసుకొని ఐటిడిఎల నుండి ప్రొసీడింగ్ కూ డా వచ్చి రుణాలకు సంబంధించిన చెక్కులు కూడా మం జూరు చేసి కేవలం రాష్ట్ర ఆర్థికశాఖ నుండి బడ్జెట్ మం జూరు అయ్యే సమయంలో పెండింగ్‌లో పెట్టిన రూ. 219 కోట్లను వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రితో ప్రత్యేకంగా మాట్లాడి వాటిని విడుదల చేయాలని సంతోష్ నాయక్ కోరారు. దానికి ప్రభుత్వ విప్ ప్రత్యేకంగా చొరవ చూపి 2019...21 సబ్సిడీ రుణాలపై పెండింగ్‌లో ఉన్న రుణాలను విడుదల చేసే విధంగా అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నేరవేర్చాలి




**ప్రజాపక్షం/ నర్సంపేట :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ నేరవేర్చాలని బిఆర్ఎస్ పార్టీ నర్సంపేట మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ అన్నారు. నర్సంపేట మండలంలోని భాంజీపేట, చంద్రయ్యపల్లి, రాజేశ్వర్‌రావుపల్లి గ్రామాల్లో రజతోత్సవ సభ సమావేశ వాల్ పోస్టర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 27 న ఎల్కతుర్తి లో నిర్వహించే బహిరంగ సభకు అందరు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ప్రతీ మహిళకు నెలకు రూ.2500/ ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టీ ఎన్నికల్లో గెలిచి ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు పూర్తి అయ్యిన కూడా నేటికీ రూ. 2500లు మాట ముఖ్యమంత్రి ఎత్తడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ప్రతీ ఒక్క మహిళలకు నెలకు రూ.2500/ వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టి ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహరాములు, క్లస్టర్ ఇన్‌చార్జీలు మంచిక నర్సయ్య, మోటూరి రవి, కట్ల సుదర్శన్ రెడ్డి, కడారి కుమారస్వామి, పెద్ది తిరుపతి రెడ్డి, పెద్ది శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు అల్లి రవి, గ్రామ పార్టీల అధ్యక్షులు జర్పుల వీరన్న, ఉప్పుల భిక్షపతి, బొజ్జ స్వామి, యువరాజు, భూషబోయిన ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల ప్లీనరీకి తరలిరావాలి



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:**ఈ నెల 21న హైదరాబాద్‌లో జరిగే తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీకి ములుగు జిల్లాలోని ఉద్యమకారులు అధిక సంఖ్యలో తరలిరావాలని జిల్లా ఉద్యమకారుల ఫోరం ప్రధాన కార్యదర్శి చంటి భద్రయ్య పిలుపునిచ్చారు. శనివారం ములుగులోని అంబేద్కర్ సెంటర్ వద్ద ప్లీనరీలో చెందిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చంటి భద్రయ్య మాట్లాడుతూ జిల్లాలోని ఉద్యమకారులు అందరూ తప్పనిసరిగా ప్లీనరీకి హాజరు కావాలని కోరారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు ప్లీనరిని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. గతంలో ఇచ్చిన హామీలను ప్రతి ఉద్యమకారుడికి గుర్తింపుకార్డు, 250 గజాల ఇంటి స్థలం, 25000 ఫించన్, బస్‌పాస్, ట్రెయిన్ పాస్, సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు బత్తుల రాణి, సీనియర్ ఉద్యమకారులు కొండి రమేస్,రేగుల మల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని అప్పిరెడ్డిపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టి సీనియర్ నాయకులు సింధె సత్యనారాయణ కుమార్తె, బాడుపెల్లి బిక్షపతి కుమారుని వివాహ మహోత్సవానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరై నూతనవ వధువరులను ఆశీర్వదించారు. వారి వెంట జిల్లా నాయకులు, మండల నాయకులున్నారు.

## జిల్లాస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక




**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** స్టేషన్‌ఘనపూర్‌లోని శ్రీవాణి గురుకులంలో జనగామ జిల్లా స్థాయి సబ్ జూనియర్ షూటింగ్ బాల్ ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ ఎంపిక క్రీడోత్సవాలలో జెడ్పీహెచ్ఎస్ కూనూరు పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న సదాశివ్, భరత్ అనే విద్యార్థులు షూటింగ్ బాల్ క్రీడలలో జిల్లా స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరక్టర్ ఆకుల సాయి కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఇందులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఈనెల 24న నారాయణపురంలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలలో జిల్లా నుంచి పాల్గొననున్నారన్నారు. విద్యార్థుల ఎంపికకు సహకరించిన ఫిజికల్ డైరక్టర్ సాయికుమార్, షూటింగ్ బాల్ జిల్లా అసోసియేషన్ బాధ్యతలు నిర్వహించిన సాంబరాజులను హెచ్ ఎం ఎండి పర్వేజ్ అభినందించారు.

## బిఆర్ఎస్ రజతోత్సవం పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/కెయు క్యాంపస్ :** ప్రభుత్వ చీఫ్ విప్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ , సూచనల మేరకు 5వ డివిజన్ అధ్యక్షుడు పున్నం చందర్ ,ఆధ్వర్యంలో 5వ డివిజన్లో సుభాష్ నగర్, దాసరి వాడలో 27న జరిగే 25 సంవత్సరాల రజతోత్సవ భారీ బహిరంగ సభ గురించి ఇంటింటా తిరిగి కరపత్రాలు పంచడంజరిగినది.కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ పండగ సాగర్, దాసరి సమ్మన్న, విశాల్ ,తాడిశెట్టి రాము, భాస్కర్, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## రైతు కుటుంబానికి అండగా నిలిచిన బిఆర్ఎస్



**ప్రజాపక్షం/మంగపేట:**మంగపేట మండలం మల్లూరు గ్రామ పంచాయతీ మొట్లగూడెం గ్రామానికి చెందిన గిరిజన రైతు యాలం నర్సింహారావు అకాల వర్షంతో అపార నష్టం చవిచూసి హత్మహత్యకు పాల్పడి వారం రోజులు హన్మకొండ ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడి ఓడిన యాలం కుటుంబానీకి ఆర్థిక సహాయం బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మృతుని కుటుంబానికి రూ.40 వేల రూపాయిలు ఆర్థిక సహాయం గా పంపించగా మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో ఆదివారం రైతు యాలం నర్సింహారావు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసినారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ తోట రమేష్, జిల్లా నాయకులు తాటి కృష్ణ, మల్లూర్ దేవస్థాన చైర్మన్ నూతిలకంటి ముకుందం పాక్స్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, మండల సీనియర్ నాయకులు చిట్టీమల్ల సమ్మయ్య, గాదె శ్రీనివాస్ చారి, నర్సింహసాగర్, గ్రామ కమిటీ అధ్యక్షులు ఉడుగుల శ్రీనివాస్ యాదవ్, మండల ఆర్గనైజేషన్ సెక్రటరీ చల్లగురుగుల తిరుపతి, పార్టీ నాయకులు కోరెం నర్సింహులు, ఆల్లె జనార్దన్ నాలి సూర్యనారాయణ, ఎండీ అఫ్జల్ పాషా, యూత్ నాయకులు పిల్లలమర్రి వేణు, సోషల్ మీడియా వారియర్స్ గుడివాడ శ్రీహరి, పూజారి సతీష్ పాల్గొన్నారు.

# ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తుంది: కలెక్టర్ రాహుల్ రాజ్



**ప్రజాపక్షం/కొల్చారం :** ధరణి వ్యవస్థకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం భూ భారతి చట్టం అమలు చేస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఆదివారం కొల్చారం మండలం రైతు వేదికలో భూభారతి చట్టం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,ఆర్టీవో మహిపాల్ రెడ్డి ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు హాజరయ్యారు. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు భూభారతి చట్టంపై కళా ప్రదర్శనలు నిర్వహించారు. అనంతరం గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి భూభారతి చట్టం సందేశం రైతులకు వినిపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా సమస్యలు పరిష్కరించుకునే అవకాశం లభిస్తుందన్నారు.నూతన భూ చట్టం తో భూ సమస్యలు పరిష్కారం*కాబోతున్నాయని, రైతులు భూ యజమానులు ఏవైనా సమస్యలు పరిష్కరించుకునే అవకాశం ధరణిలో లేదని, కానీ ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టంలో సమస్యలు, అభ్యంతరాలు తెలియజేసే అవకాశం కల్పించిందన్నారు. భూసమస్యల పరిష్కరించేందుకు రైతులు, ప్రజలు, మేధావుల అభిప్రాయాలు, సూచనలతో భూభారతి చట్టాన్ని ప్రభుత్వం రూపొందించిందన్నారు. రైతులు, భూ యజమానులు భూభారతి చట్టం ద్వారా తమ భూ సమస్యలు పరిష్కరించుకోవాలని అన్నారు. తమ సమస్యలను హెల్ప్ డెస్క్ లో అందజేయవచ్చన్నారు. మెదక్ జిల్లా కుల్చారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, భూ యజమానులు, ప్రజలు తమతమ భూసమస్యలు, వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఈ అవగాహన సదస్సులో అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. రైతులు, భూయజమానులు అడిగిన ప్రశ్నలకు భూభారతి చట్టం ద్వారా వాటికి ఉన్న పరిష్కారాలను తెలియజేస్తూ ఆర్డీవో మహిపాల్ రెడ్డి సమాధానాలిచ్చారు. భూభారతి చట్టంలోని మార్గదర్శకాలను ఆర్డీవో చదివి వినిపించారు. చట్టంలోని వివరాలను తెలియజేసే కరపత్రాలను రైతులు, భూ యజమానులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ గఫర్, డీఈఓ రాధా కిషన్, వ్యవసాయ శాఖ అధికారి పుణ్యావతి, ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# ఆత్మరక్షణకు ఎంతో కరాటే ద్రోహదం



**ప్రజాపక్షం/నర్సాపూర్:** నర్సాపూర్ పట్టణంలోని జూనియర్ కాలేజ్ గ్రౌండ్ల్. రెంజుకి ఘూట్ ఖాన్ కరాటే పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో నర్సాపూర్ మెదక్ అన్నారం రుస్తుంపేట్ కౌడిపల్లి 80 మంది విద్యార్థులు కరాటే హాజరైనారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు నర్సాపూర్, ఎస్సై లింగం హాజరై ఉత్తీర్ణులైన కరటి విద్యార్థులకు సర్టిఫికెట్ పంపిణీ చేయడం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఆత్మరక్షణకు కరాటే ఎంతో అవసరం విద్యార్థులు స్త్రీలు పురుషులు కరాటే నేర్చుకోవడం వల్ల వారి ఆత్మ రక్షణకు ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ నాగేష్, అశోక్, సత్యనారాయణ, నరసింహ, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యోదయలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**ప్రజాపక్షం/నెక్కొండ:** 201314 సంవత్సరంలో వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం లోని విద్యోదయ పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థిని విద్యార్థులు ఇన్ని సంవత్సరాల అనంతరం మళ్లీ అందరూ పాఠశాల ఆవరణలో కలుసుకొని గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఆటలు పాటలతో ఆనాటి రోజుల్లోకి వెళ్లిపోయారు. వీరందరిని ఉద్దేశించి పాఠశాల విద్యార్థిని విద్యార్థులచే నేటి వరకు పెద్ద సారు అని పిలుచుకునే చల్ల నాగార్జున రెడ్డి మాట్లాడుతూ, మీరందరూ భవిష్యత్తులో మంచి నైతిక విలువలతో ఉండాలని ఆకాంక్షించారు. పూర్వ విద్యార్థులైన మీరందరు ఇలా కలుసుకోవడం ఆనందంగా ఉందని, భవిష్యత్తులో కూడా ఇలాగే కలుసుకోవాలని, ఇదే కాకుండా మీరందరూ ఎంత ఎత్తుకు ఎదిగిన మీతోటి బెంచ్ మెంట్, క్లాస్మేట్లను, గుర్తించుకొని వారికి తోచిన సహాయ సహకారాలు అందిస్తూ ఒక కుటుంబంలా జీవించాలని ఈ విధానం మీ పిల్లలకు సైతం నేర్పాలని ఆయన ఆకాంక్షను వ్యక్తం చేశారు.

# పైసల రాజకీయం బంద్ చేసుకో...

## మహేశ్‌గుప్తాపై కాంగ్రెస్ నాయకుల ఫైర్



**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా తన పైసల రాజకీయం బంద్ చేసుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్‌గుప్తా ఫైరయ్యారు. ఆదివారం శివ్వంపేటలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడారు. డబ్బులు ఉన్నాయని యువతకు డబ్బులు ఇచ్చి చెడగొడుతున్నాడని ఆరోపించారు. శివ్వంపేట మండలానికి కాంగ్రెస్ పార్టీ చేసిందేమిలేదని చేసిన ఆరోపణలు కొట్టిపడేశారు. మండలానికి కోట్ల రూపాయల నిధులు విడుదల అయ్యాయని త్వరలోనే గ్రామాల్లో సీసీరోడ్లు ప్రారంభిస్తామన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు పెద్దచెరువు కట్ట అభివృద్ధి ఎందుకు చేయలేదని మండిపడ్డారు. ప్రస్తుతం శివ్వంపేట పెద్దచెరువు కట్ట మరమ్మత్తులు చేస్తున్న పనికి తన డబ్బులు కాకున్నా తానే చేపిస్తున్నానని చెప్పడం సమంజసం కాదన్నారు. ఇతరుల డబ్బులతోనే కట్ట మరమ్మత్తులు చేస్తుండడం నిజమా కాదా.. చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతీ హామీ నిలబెట్టుకుంటుందని అన్నారు. కాంగ్రెస్ నాయకులపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని అన్నారు. పీఏసీఎస్ ఛైర్మన్ వెంకటరాంరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే సునీతారెడ్డి ఎప్పుడు చూసినా ప్రొటోకాల్ అంటారని, తనకు కూడా ప్రొటోకాల్ ఉంటుందని, తనకు సమాచారం లేకుండా ఎలా విస్మరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ ఛైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు వారాల గణేశ్, బిచ్కుంద అంజయ్య, కమలయ్యగారి వెంకటేశ్, ప్రభులింగం గౌడ్, బుర్ర మురళీగౌడ్, పెద్దపులి సతీశ్, ఇసారపు రాజు, బాసంపల్లి నరిసింహాగౌడ్, మంగళపర్తి స్వామి, శేక్‌అలీ కార్యకర్తలు ఉన్నారు.

# 22న భూ భారతిపై అవగాహన సదస్సు తహసీల్దార్ దత్తు రెడ్డి

**ప్రజాపక్షం/రేగోడు:** మండల పరిదిలోని రైతు వేదికలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనె22న మంగళవారం మధ్యాహం ఒకటి గంటలకు భుభారతి పై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు దీనికి ప్రతి ఒక్కరు రైతులు అధికారులు హుజరుకావాలని తాసిల్దార్ దత్తు రెడ్డి ఫిరాజోద్దీన్ తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల పరిధిలోని నందిగామ గ్రామంలో రామంపేట సొసైటీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాంను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, దాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులకు సద్వినియోగం చేసుకోవాలని నాసిరకమైన ధాన్యం కాకుండా ఏ గ్రేడ్ ధాన్యాన్ని సెంటర్ తరలించి రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు దళారులకు నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం చేపడుతున్న కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ లద్ద నిర్మల నర్సింలు, లద్దప్రీతి రాజగోపాల్, బిజ్జ దాస్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కిరాణం షాపులో దొంగలు



**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం లోని కస్న తండలొని ఎస్సీ కాలనీలోని చిరు వ్యాపారి పానుగంటి అశోక్ కిరాణం షాపులో గుర్తు తెలియని దొంగలు షట్టర్ పైకి లేపి అందులోని నగదు, కిరాణా వస్తువులు, సుమారుగా 12 వేల రూపాయల విలువగాలవి ఎత్తుకెల్లినట్టు అశోక్ నెక్కొండ పోలీస్ ష్టేషన్ లో ఫిర్యాదు చేశారని ఎస్ఐ మహేందర్ తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై మహేందర్ తెలిపారు.

# 14 నుంచి 20వరకు అగ్నిమాపక వారోత్సవాలు



**ప్రజా పక్షం/ వేములవాడ టౌన్:** ఏప్రిల్ 14 నుండి 20వ తేదీ వరకు నిర్వహించిన అగ్నిమాపక వారోత్సవాల ముగింపు కార్యక్రమం ఆదివారం వేములవాడ పట్టణంలోని ఫైర్ స్టేషన్లో నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులకు అగ్ని ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గూర్చి అలాగే అగ్ని ప్రమాదాలు జరగకుండా ఎలాంటి జాగ్రత్తలు వహించాలో అవగాహన కల్పించారు. లీడింగ్ ఫైర్ మాన్ బి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ 1944 ఏప్రిల్ 14వ తేదీన ముంబై విక్టోరియా డాక్టర్లు ఒక నౌకకు అగ్ని ప్రమాదం సంభవించి విధి నిర్వహణలో 66 మంది అగ్నిమాపక దళ సిబ్బంది ప్రాణాలు కోల్పోయారని వారి స్మారకార్థం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుండి 20వ తేదీ వరకు దేశవ్యాప్తంగా అగ్నిమాపక దళ వారోత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వేములవాడ పట్టణంలోని ప్రైవేటు ప్రభుత్వ పాఠశాలలు, అపార్ట్మెంట్స్, గ్యాస్ గోడౌన్స్, ఫంక్షన్ హాల్స్, ఇండస్ట్రియల్ ఏరియాస్, తోపాటు పలు ప్రధాన కూడళ్లలో ఫైర్ మాక్ డ్రిల్ నిర్వహించి స్థానిక ప్రజలకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించమని తెలియజేశారు. అలాగే కేవలం అగ్ని ప్రమాద సమయాల్లోనే కాకుండా రోడ్డు ప్రమాదాలు రైలు ప్రమాదాలు భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయాలలో కూడా సిద్ధంగా ఉండి ప్రాణ నష్టం జరగకుండా చూడటమే అగ్నిమాపక దళ ప్రధాన కర్తవ్యం అన్నారు. ప్రమాదాలు సంభవించినప్పుడు గాబరా పడి మనస్తైర్యం కోల్పోకుండా జాగ్రత్తతో వ్యవహరించాలని వెంటనే మీకు దగ్గరలోని అగ్నిమాపక కేంద్రం కు సమాచారం అందించాలని వారు సూచించారు. అనంతరం లీడింగ్ ఫైర్ మాన్ అగ్నిమాపక సిబ్బందిని వారి పనితీరును అభినందించారు. పలువురు కాలనీవాసులు అగ్నిమాపక సిబ్బంది సేవలు అభినందనీయం అని అగ్ని మాపక అధికారులను, సిబ్బందిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో లీడింగ్ ఫైర్ మెన్ సాయిలు, ఫైర్ మెన్స్ శంకర్ శేఖర్ ఉపేందర్ రావు ప్రేమ్చంద్ మహేష్ భాస్కర్, కే చంద్రశేఖర్ దుర్గరాజ్, హోంగార్డ్స్ జీవన్ రెడ్డి షాదుల్లా, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు న్యాయవాది సేవలు అభినందనీయం



**ప్రజాపక్షం/శివ్వంపేట :** హైకోర్టు సీనియర్ న్యాయవాది, ప్రసాద్ చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ జిన్నారం పెద్దగౌని శివకుమార్‌గౌడ్‌రమాదేవి దంపతుల సేవలు అభినందనీయమని తాజా మాజీ సర్పంచ్ స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆదివారం గూడురు గ్రామపంచాయతీకి రూ. లక్షా50వేల తన సొంత ఖర్చులతో చెత్త సేకరణకు ట్రాక్టర్ ట్రాలీ డొనేట్ చేయడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేసి శివకుమార్‌గౌడ్ దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బేగరి నర్సయ్య, కొత్తకుమ్మరి శ్రీనివాస్, గొల్ల శ్రీశైలం, సత్తయ్య, తీగల ముత్తయ్య, తీగల శ్రీను తదితరులు ఉన్నారు.

# కరెంటోళ్ల నిర్లక్ష్యంతో కాలిపోయిన తోట

## నిర్లక్ష్యం చేసిన కరెంట్ ఒఇని సస్పెండ్ చేయాలి



**ప్రజాపక్షం/చిట్యాల:** మండలంలోని గుంటూరు పల్లి గ్రామానికి చెందిన పాలపు రాంబాబు సతీమణి మాధవి లా తోట ఇటీవల అకాల వర్షానికి కరెంటు తీగ తెగి షార్ట్ సర్క్యూట్ అయ్యి వీరికి చెందినటువంటి 1ఎకరం 20 గుంటల భూమిలో గత ఆరు సంవత్సరాలుగా శ్రీ చందనం, ఎర్రచందనం, జామ, మామిడి చెట్లను పెంచుకుంటున్నారు. ఈ కరెంట్ షాక్ వల్ల చెట్లు, డ్రిప్స్ పైపులు, ప్లాస్టిక్ పైపులు పూర్తిగా కాలి బూడిద అయిపోయాయి. ఎన్నిసార్లు విద్యుత్ అధికారులకు చెప్పిన కరెంటు వైర్లను మాత్రం సరి చేయలేదని వారి వల్లే ఈ దుస్థితి జరిగిందని, ఈ కుటుంబం ఆ భూమిపై పెట్టిన పెట్టుబడి వచ్చే టైం కు ఇలా జరిగిందని ఈ విషయంపై సంబంధిత కరెంట్ ఏఈ ని వివరణ అడగగా నిర్లక్ష్యంగా మేమేం చెయ్యం అని సమాధానం ఇస్తున్నారని, తక్షణమే కరెంట్ ఏఈని సస్పెండ్ చేయాలని క్రిమినల్ కేసులు నమోదు చేయాలని లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్, విముక్త చిరుతల పార్టీ తెలంగాణ రాష్ట్ర యువజన యూత్ అధ్యక్షులు అంబాల అనిల్ కుమార్ జిల్లా ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. 10 నుండి 15 లక్షల నష్టపరిహారం జరిగిందని మహిళ రైతు మాదవి బోరున విలపిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి రైతు కుటుంబాన్ని సందర్శించి ప్రభుత్వం నుండి నష్టపరిహారాన్ని ఇప్పించాలని వారు అన్నారు. లేకపోతే రెండు పార్టీల ఆధ్వర్యంలో రైతు కుటుంబానికి మద్దతుగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి




**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మరిపెల్లి మురళిస్వాతి దంపతుల కుమార్తె మనస్వి పుట్టినరోజు కార్యక్రమం మండలంలోని ఎంఎన్ఆర్ గార్డెన్‌లో వేడుకలు జరుగగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి పాల్గొని చిన్నారి మనస్విని ఆశీర్వదించింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, నాయకులు పుల్లయ్య, నాగరాజు, జాకీర్‌హుస్సేన్, ఉమేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## లకావత్ ధన్వంతికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లకావత్ ధన్వంతి జన్మదిన సందర్భంగా జనగామ పట్టణంలోని వారి నివాసంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొని కేక్‌కట్‌చేసి శాలువాతో ధన్వంతి దంపతులను ఘనంగా సత్కరించి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మెంబర్ లక్ష్మినారాయణ నాయక్, నాయకులు యాకన్న, నరసింహ, రాజేందర్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## సిరిమల్లి చెట్టు కింద రాగులమ్మ జానపద గేయం షూటింగ్

### వర్తమాన గేయ రచయిత దాసరపు నరేష్



**ప్రజాపక్షం/చిట్యాల:** ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం గంగారం అడవి ప్రాంతంలో, మేడారం మారముల గ్రామాలలో, జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని వెలిశాల గుట్టల పరిసర ప్రాంతాలలో చిట్యాల మండలంలోని తిర్మలపురం గ్రామానికి చెందిన వర్తమాన గేయ రచయిత దాసారపు నరేష్ దాదాపుగా వందలాది పాటలు రాయగా పదుల సంఖ్యలో పాటలు హిట్లు సాధించాయి ఆదివారం సిరి మల్లె చెట్టు కింద రాగులమ్మో ఓ రాగులమ్మ అనే జానపద గేయాన్ని చిత్ర బృందం యూనిట్ సభ్యులతో ఈ పాట షూటింగును చిత్రీకరించారు. వర్తమాన గేయ రచయిత దాసరపు నరేష్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో ఎన్నో పాటలు రాశానని కాలుకు గజ్జ కట్టి భుజాన గొంగడి వేసి వేదికల పైన గ్రామాలలో పాటలు పాడామని, తెలంగాణ ఏర్పాటులో కళాకారుల పాత్ర కీలకమని తెలుపుతు అయినప్పటికీ ఏ లాంటి ఉద్యోగ అవకాశాలు, పనులు లేక, కలన్ని నమ్ముకొని కల నైపుణ్యాన్ని పక్కకు పెట్టలేక చైతన్య గీతాలు, ఉద్యమ నేపథ్యం గల పాటలు, భక్తి పాటలు, జానపద పాటలు అన్ని రకాల పాటలు రాస్తూ పాడుతూ కాలప్రయానములో జీవితాన్ని గడుపుతూ పాటలే ప్రాణంగా నమ్ముకుని అవకాశం వచ్చిన పాటల కోసం ఇలా కొంతమంది సినీ ఆర్టిస్టుల తో మిత్రులతో ఇలాంటి షూటింగ్లు చిత్రీకరిస్తున్నామని, పాట రిలీజ్ అనంతరం ప్రజలు పల్లె ప్రకృతి అందాలపై పల్లె పాట కళాకారులను ఆదరించాలని వేడుకుంటున్నమన్నారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ బృందం సభ్యులు లకవత్ రాములు సత్యమ్మ, నాగు నాయక్, సత్య ఈషా, విష్ణు మహంకాళి, శ్రీ రాజ్ నాగేళ్ల, తదితరులు పాల్గొన్నారు.

## 20 క్వింటాళ్ల నల్లబెల్లం పటిక పట్టుకున్న పోలీసులు



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** 20 క్వింటాళ్ల నల్లబెల్లం పటికను పోలీసులు పట్టుకున్న సంఘటన మండల కేంద్రంలో ఆదివారం ఉదయం చోటు చేసుకుంది. ఎస్ఐ సృజన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం సింగరాజుపల్లి టోల్ గేట్ వద్ద అనుమానాస్పదంగా ఒక టాటా ఏసీ వాహనం కనిపించగా పోలీసులు బండిని ఆపే ప్రయత్నం చేయగా డ్రైవర్ ఆపకుండా ముందుకెళ్లిపోయాడన్నారు. దీంతో వాహనాన్ని వెంబడించి పట్టుకుని అందు లో ఏముందో చూడగా సుమారు 20క్వింటాళ్ల నల్లబెల్లం పటిక ఉందని వెంటనే బండిని సీజ్‌చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదుచేసినట్లు తెలిపారు.పారిపోయిన డ్రైవర్ జాటోత్ నవీన్ తొర్రూరు గ్రామానికి చెందిన వ్యక్తి అన్నారు.

## స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలి

**ప్రజాపక్షం/ఇల్లంతకుంట :** రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ బకాయిలు విడుదల కాకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బకాయిలు గత 4 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మొత్తం బకాయిలు ఒకే సారి విడుదలచేస్తామని చెప్పి ఇప్పటికీ విడుదల చేయకపోవడం సరికాదని, వెంటనే స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు మొత్తం ఒకేసారి విడుదల చేయాలని ఎఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు బండారి చందు గౌడ్ డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద దాదాపు రూ.10,000 కోట్లు బకాయిలు పెండింగ్ లో ఉన్నాయని, 2021 నుంచి 2025 విద్యాసంవత్సరాలకు సంబంధించిన ఫీజు బకాయిలు గత ప్రభుత్వం సకాలంలో చెల్లించకపోవడంతో బకాయిలు పేరుకుపోయాయని, విద్యాసంవత్సరం పూర్తి అయిన విద్యార్థులు ధ్రువపత్రాల కోసం కళాశాలలకు వెళ్తే యాజమాన్యాలు ఫీజులు చెల్లిస్తేనే ధ్రువపత్రాలు ఇస్తామంటూ చెపుతున్నాయని దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు అప్పులు చేసి మరీ ఫీజులు కట్టే పరిస్థితి ఉన్నదని, గ్రామీణ ప్రాంత కళాశాలల యాజమాన్యాలు సైతం ఫీజు బకాయిలు రాక అనేక ఇబ్బందులు పడుతున్నారు. సిబ్బందికి జీతాలు ఇవ్వ లేనీ పరిస్థితి ఉందని, ఇంటర్ నుంచి ఇంజనీరింగ్ వరకు మూడేళ్లుగా రీయింబర్స్మెంట్ కింద చెల్లింపులు చేయకుండా కెసిఆర్ నిర్లక్ష్యం చేస్తే ఎన్నికల్లో విద్యార్థులు వారి తల్లిదండ్రులు బిఆర్ఎస్ ని ఓడించి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చారని కాంగ్రెస్ కూడా ఫీజు రీయింబర్స్మెంట్ పై దాటవేస్తూ పాతవి, కొత్తవి అంటూ మాట్లాడటం సరికాదని పాత వాటికి సంబంధించి చర్చిద్దామని వాటిని వన్ టైం సెటిల్మెంట్ చేసుకోవాలని సీఎం మాట్లాడడం సరికాదని వన్ టైం సెటిల్మెంట్ అంటే కొంతమంది విద్యార్థులకే మేలు జరుగుతుందని మిగతా విద్యార్థుల డబ్బులు ఎవరు చెల్లిస్తారని ఎన్నికల్లో గెలిచాక వెంటనే మొత్తం నిధులు విడుదల చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డిఇచ్చిన మాటకు కట్టుబడి వెంటనే పెండింగ్ స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు మొత్తం ఒకటేసారి విడుదల చేయాలని అసెంబ్లీ సమావేశాలను సైతం అడ్డుకుంటామని వారు హెచ్చరించారు.

## శ్రీసీతారామచంద్రస్వామి ఆలయానికి నగదు అందజేత



**ప్రజాపక్షం/గణపురం:**గణపురం మండల కేంద్రం లోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయం లో ఆదివారం స్వామివారికి ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అదే విధంగా మండల కేంద్రానికి చెందిన జై రెడ్డి మాధవి, మహేందర్ రెడ్డి దంపతులు ఆలయ అభివృద్ధికి 10,000 రూపాయలను ఆలయ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ కి అందజేయడం జరిగింది. అదే విధంగా గణపురం మండలం వెలుతుర్లపల్లి క్రాస్ చెందిన పాండవుల భద్రయ్య 2,000 రూపాయలను ఆలయ అభివృద్ధి కొరకు ఆలయ అధ్యక్షులు కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండారు శంకర్, మూల శ్రీనివాస్ గౌడ్, బూర రాజగోపాల్, మాదాసు అర్జున్, బటిక స్వామి, దయ్యాల భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోటగుళ్లలో స్టేషన్ ఘనపూర్ ఆర్‌డిఓ ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/గణపురం:**గణపురం మండల కేంద్రం లోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళలో జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ ఆర్డిఓ ధరంసోతు వెంకన్న స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి గణపతి, నందీశ్వర, గణపేశ్వర స్వామి వారికి అభిషేకం నిర్వహించారు. పూజ కార్యక్రమాల అనంతరం కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆర్డిఓ వెంకన్నను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. మొదటిసారి ఆలయాన్ని సందర్శించిన సందర్భంగా ఆర్డిఓ వెంకన్న కోట గుళ్ళు గోశాల గోమాతలకు రూ.5 వేల తో దాన బస్తాలను అందజేశారు. కోటగుళ్ళు గోశాల గోమాతలకు దాన బస్తాలు అందజేసిన ఆర్డిఓ వెంకన్నకు కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/చిట్యాల**ఈ నెల 27న వరంగల్ ఎల్కతుర్తిలో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రజలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అల్లం రవీందర్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం అల్లం రవీందర్ విలేకరులతో మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని పదేండ్ల కేసీఆర్ పాలనలో అన్నిరంగాల్లో దేశంలోనే నెంబర్వన్గా తీర్చిదిద్దినట్లు పేర్కొన్నారు. రజతోత్సవ సభకు మండల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## జాగ్రత్తగా ఉండండి... అంతర్రాష్ట్ర దొంగల హల్‌చల్

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** ఊరు కాదు వాళ్లది, రాష్ట్రం కాదు, మన బాష అసలే రాదు, కానీ వారు అన్నిట్లో ఆరితేరిన వారు గ్రామాలలో రాత్రిపూట రెక్కీ నిర్వహిస్తున్నారు తస్మాత్ జాగ్రత్త. గ్రామాలలో ఇప్పటికే వారు తమ పని తాము చేసుకుంటూ పోతున్నారు. ఇప్పటికైనా గ్రామాలలో ప్రజలు అపరిచితవ్యక్తులు ఎవరైనా వారి కం ట కనబడితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కి లేదంటే డయల్ 100కి ఫోన్ చేసివివరాలుతెలియజేయాల్సిందిగామండలప్రజలుకోరుతున్నారు.